www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2  సంచిక -206  మంగళవారం 8 అక్టోబర్ 2024  ఎడిటర్ : మారేపల్లి అశోక్  పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

### పంటరుణాల మాఫీపై ప్రధానికి లేఖ

## దేశ ప్రజలందరినీ మోసం చేయడమే

- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసుకు మేలు చేసేందుకు ప్రధానికి అబద్దాలతో లేఖ
- రాసిన లేఖపై మీతో బహిరంగ చర్చకు నేను సిద్ధం ...
- మీరు సిద్దమైతే తేదీ, వేదిక ఖరారు చేయాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి సవాల్
- రుణాలను మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చింది వాస్తవం కాదా?




హైదరాబాద్ అక్టోబర్ 7

రైతులకు పంట రుణాల మాఫీ అంశంపై ఆదివారం (2024 అక్టోబరు 06) నాడు తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారికి రాసిన లేఖ కొన్ని వాస్తవాలను కప్పిపుచ్చేలా ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పిసిసి చీఫ్ గా మీరు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 2023 డిసెంబర్ 09న రైతులందరికీ రూ.2 లక్షల వరకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని రైతులకు హామీ ఇచ్చింది వాస్తవం కాదా? కానీ, ఆరు నెలలైనా రుణమాఫీ హామీ అమలు అడుగు ముందుకు పడకపోవడంతో, రైతుల్లో కాంగ్రెసు

మిగతా 2లో...



## వామపక్ష తీవ్రవాదంపై తుది సమరానికి సమయం ఆసన్నం

- దేశంలో వామపక్ష తీవ్రవాదం చివరి దశలో ఉంది
- 2026 మార్చి నాటికి దేశం ఆ సమస్య నుంచి విముక్తి కానున్నట్లు ఆయన వెల్లడి
- వామపక్ష తీవ్రవాద హింస వల్ల మరణించిన వారి సంఖ్య 100 కన్నా తక్కువకు పడిపోయింది
- ప్రస్తుతం 80 శాతం నక్సల్స్ కేడర్ చత్తీస్‌ఘడ్‌లో మాత్రమే ఉంది
- కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా

## టీడీపీలోకి తీగల కృష్ణారెడ్డి?

- చంద్రబాబును కలిసిన తీగల కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు
- ఏపీ సీఎంను తన మనవరాలి పెళ్లికి ఆహ్వానించనున్న మల్లారెడ్డి
- ఈ భేటీ అనంతరం టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించిన తీగల కృష్ణారెడ్డి



హైదరాబాద్

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుతో పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణా రెడ్డి భేటీ అయ్యారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తీగల కృష్ణారెడ్డి జూబ్లీహిల్స్ లోని చంద్ర బాబు నివాసంలో ఆయన్ను కలిశారు. ఈ సందర్భం గా తీగల కృష్ణారెడ్డి కీలక ప్రకటన చేశారు. తాను టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆయన బీఆర్ఎస్ పార్టీలో

మిగతా 2లో...




## జేడీయూకి 20 సీట్లు కూడా రావు

- బీజేపీ, నితీశ్ కుమార్‌లు ఎన్నికల్లో ఓటమిని చవిచూడాల్సి ఉంటుంది
- నితీశ్ కుమార్ రాజకీయంగా భారంగా మారారు
- ఆయనతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోదు
- ఒకవేళ పెట్టుకున్నా ఆ పార్టీ మునగడం ఖాయం
- జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు, నాయకుడు ప్రశాంత్ కిషోర్

# ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

- అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది.
- తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారు
- హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్
- హైడ్రాపై తప్పుడు ప్రచారం మానుకోవాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హైదరాబాదులో చెరువుల్లో ఆక్రమణలు
- హైడ్రా తీసుకువచ్చి ఆక్రమణలు తొలగిస్తున్న కాంగ్రెస్ సర్కారు
- ప్రజలకు మేలు చేస్తుంటే తప్పుడు ప్రచారాలేంటన్న భట్టి



హైదరాబాద్

తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం హైదరాబాద్‌లో స్పందించారు. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ అంటనే.. రాక్స్, లేక్స్, పార్క్స్ అని ఆయన ఈ సందరరేగా అభివరి?ంచారు. హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే తమ

మిగతా 2లో...



## బొగ్గు గనిలో భారీ పేలుడు

- ఏడుగురు దుర్మరణం
- పలువురు గాయాలు..
- ప్రమాదకరంగా కొందరి పరిస్థితి
- పేలుడు ధాటికి బొగ్గు గని సమీపంలోని పార్కింగ్ వాహనాలు సైతం ధ్వంసం
- గంగారామ్‌చక్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన గనిలో బొగ్గు వెలికి తీసేందుకు బాంబులు పెడుతుండగా ఈ పేలుడు సంభవించినట్టు సమాచారం



## ఫలప్రదంగా చర్చలు

- మాల్దీవులు అధ్యక్షుడి యూటర్న్..
- భారత్‌కు రాగానే మారిన మాట తీరు
- త్వరలో మాల్దీవుల్లో ప్రధాని మోదీ పర్యటన
- ఇరు దేశాలకు చెందిన కొన్ని రంగాలలో ఆర్థిక సంబంధాలు, కనెక్టివిటీ, సాంస్కృతిక అనుసంధానం, సహకారాన్ని మెరుగుపరచడానికి గల మార్గాలను ఈ సమావేశంలో చర్చించాం"
- మాల్దీవుల్లో పర్యటించాల్సిందిగా మహమ్మద్ ముయిజ్జు ఆహ్వానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడి
- 10 నెలలుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్లయింది
- గతంలో భారత ప్రధానిని, భారత్‌ని తక్కువ చేస్తూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి.


# మూసీ ప్రక్షాళనకు సహకరించాలి

- ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి
- అమిత్ షాను కలిసి వరద సాయం పెంచాలని విజ్ఞప్తి



ఢిల్లీ

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. తెలంగాణకు వరద నష్టం సాయం పెంచాలని అమిత్ షాకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో వరదలు స ృష్టించిన విధ్వంసాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ భేటీలో మూసీ ప్రక్షాళన అంశం కూడా ప్రస్తావనకు వచ్చింది. కేంద్రం చేపడుతున్న నమామి గంగే ప్రాజెక్టు తరహాలో మూసీ ప్రక్షాళన కార్యాచరణకు కూడా నిధులు అందించాలని రేవంత్ రెడ్డి హెూంమంత్రి అమిత్ షాను కోరినట్టు తెలుస్తోంది. ఇవాళ ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. దేశంలో నక్సలిజం రూపుమాపడంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు కూడా హాజరయ్యారు.



## రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయింది

- హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది
- రిజిస్ట్రేషన్లు పడిపోయాయి... ఆదాయం తగ్గిపోయింది
- హైదరాబాద్‌ను కాపాడుకోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్ పంపి భయాన్ని సృష్టించాడు.
- పనిమంతుడని పందిరేపిస్తే.. పిల్లి తోక తగిలి కూలిందట..
- రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్

కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పనిమంతుడని పందిరేపిస్తే పిల్లి తోక తగిలి కూలిందట.. గట్లనే ఉంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు అని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణకు గుండెకాయ వంటి హైదరాబాద్‌ను కాపాడు కోవటం చేతకాక, సామాన్యులపైకి బుల్డోజర్స్

మిగతా 2లో...

# పంటరుణాల మాఫీపై ప్రధానికి లేఖ దేశ ప్రజలందరినీ మోసం చేయడమే

-మొదటిపేజీ తరువాయి

పట్ల నెలకొన్నఆగ్రహాన్ని గ్రహించిన మీరు ... 2024 మే నెలలో జరిగిన లోకసభ ఎన్నికల సందర్భంగా, కాంగ్రెస్ ఎలక్షన్ క్యాంపేనులో భాగంగా 2024 ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామంటూ కనిపించిన దేవుళ్లందరిపైనా ఒట్టుపెట్టి మరీ హామీ ఇచ్చిన మాట వాస్తవం కాదా? తీరా ఆగస్టు 15 కల్లా మీరు పంట రుణాలను సగం మంది రైతులకు మాత్రమే మాఫీ చేసి, మగిలిని సగం మందికి మాఫీ చేయని మాట వాస్తవం కాదా? ఇదే విషయాన్ని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు శనివారం (2024 అక్టోబరు 05) నాడు మహారాష్ట్రలో జరిగిన ఓ బహిరంగ సభలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ పూర్తిగా అమలు చేయలేదని, రుణమాఫీ కోసం రైతులింకా ఎదురు చూస్తున్నారంటూ గౌరవ ప్రధాని మోదీజీ వాస్తవాలను వివరించారు. గౌరవ ప్రధాని మోదీజీ వ్యాఖ్యలు మహారాష్ట్ర రైతులను ప్రభావితం చేస్తాయని, ఆ రాష్ట్రంలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు విజయావకాశాలను దెబ్బతీస్తాయని మీ పార్టీ అధిష్టానం గ్రహించి మిమ్మల్ని ఆదేశిస్తే, మీరు గౌరవ ప్రధాని మోదీజీకి లేఖ పేరుతో కొన్ని వాస్తవాలను విస్మరిస్తూ, కొన్ని అబద్దాలను రంగరిస్తూ తెలంగాణ సర్కారు రైతులకు రుణమాఫీ చేసినట్టుగా చెప్పడం దేశ ప్రజలందరినీ తప్పుదోవపట్టించడం, మోసం చేయడం కాదా? సిఎంగా మీరు గౌరవ ప్రధానికి రాసిన లేఖలో రెండు వాస్తవాలను (1. రాష్ట్ర బడ్జెటులో రుణమాఫీ కోసం కేటాయించిన రూ.26 వేల కోట్లు 2. రుణమాఫీ కోసం క్యాబినెటు నిర్ధారించిన రూ.31 వేల కోట్లు) మాత్రమే వెల్లడించారు. కానీ, వీటితో ముడిపడి మీరు రైతులను మభ్యపెట్టి, మోసం చేసిన అంశాలను, మిగిలిన వాస్తవాలను విస్మరించి గౌరవ ప్రధానికి లేఖ రాయడం ద్వారా దేశ ప్రజలందరినీ తప్పుద్రోవ పట్టించడం, ముమ్మాటికీ మోసపూరితమే. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ అంశంలో రైతులను మభ్యపెట్టి మోసం చేసిన తీరును ప్రశ్నిస్తూ మీకు రాసిన ఈ లేఖ కాపీని కూడా గౌరవ ప్రధాని మోదీజీకి పంపుతున్నాను. ముఖ్యమంత్రి గారూ ... రైతులకు పంట రుణాల మాఫీ అంశంపై బహిరంగ చర్చకు సిద్దమేనా రైతులకు పంటరుణాల మాఫీ అంశంపై టిపిసిసి చీఫ్‌గా, ముఖ్యమంత్రిగా మీరు వివిధ సంధర్భాల్లో మాట్లాడిన మాటలకు, ఇచ్చిన హామీలకు, తీరా రుణమాఫీ జరుగుతున్న విధానానికి ఏమైనా పొంతన ఉందా? రుణమాఫీ అంశంలో మీరు రైతులను మభ్యపెడుతూ మోసం చేస్తున్న తీరుకు సంబంధించి నేను సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం ఇవ్వగలరా ...

1. కాంగ్రెసు అధికారంలోకి వస్తే రైతులకు రూ.రెండులక్షల్లోపున్న పంటరుణాలను ఒకే దఫాలో అమలు చేస్తామని టిపిసిసి చీఫ్ గా మీరు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా హామీ ఇవ్వలేదా.... మరి, సగం మంది రైతులకు రుణాలు మాఫీకాని మాట వాస్తవం కాదా?

2. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబరు 09వ తేదీన అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరు హామీ ఇచ్చారు కదా ... మరి, పది నెలలైనా ఆ హామీ పూర్తిగా అమలు కాలేదు కదా?

3. రూ.రెండు లక్షల్లోపున్న పంటరుణాల మాఫీకి అవసరమయ్యే నిధుల మొత్తం రూ.49,500 కోట్లు ... అని స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) మొదట్లోనే చెప్పింది వాస్తవం కాదా?

4. ఆ తర్వాత పంట రుణ మాఫీకి రూ.40 వేల కోట్లు ఖర్చవుతాయని 2024 మే నెల ఒకటో తేదీన గాంధీభవనులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రిగా మీరు మాట్లాడింది వాస్తవం కాదా?

5. లోకసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా మీరు దేవుళ్లపై ప్రమాణం చేస్తూ 2024 ఆగస్టు 15 కల్లా రైతులందరికీ రుణమాఫీ చేస్తామన్నది వాస్తవం కాదా?

6. దాని తర్వాత జరిగిన కేబినెట్ భేటీలో రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమని నిర్ణయించింది వాస్తవం కాదా?

7. కానీ, తీరా రాష్ట్ర బడ్జెట్లో రుణమాఫీ పథకానికి కేటాయించింది రూ.26 వేల కోట్లు మాత్రమే అన్నది వాస్తవం కాదా?

8. తీరా 2024 జూలై 18 నుంచి ఆగస్టు 15 వరకు కేవలం 22 లక్షల 22 వేల మంది రైతులకు రూ.17 వేల 869 కోట్లు మాత్రమే మాఫీ చేసింది వాస్తవం కాదా? ఇది మొత్తం రుణ మాఫీ కావాల్సిన రైతుల సంఖ్యలో, అవసరమయ్యే నిధుల్లో సగం కంటే తక్కువ కాదా?

9. బీఆర్ఎస్ సర్కారు 2014లోనే లక్షలోపు రుణాలున్న 35లక్షల మందికి రుణ మాఫీ కోసం రూ.16,144 కోట్లు ఇచ్చింది. 2018లో అదే లక్షలోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అవసరమని తేల్చింది. ఈ లెక్కన రెండు లక్షల్లోపున్న పంటరుణాలను మాఫీ చేసేందుకు ఇపుడు 2024లో రూ.49,500 కోట్లు అవసరమన్న బ్యాంకర్స్ కమిటీ నివేదికను రాష్ట్ర సర్కారు ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు పక్కన పెట్టింది వాస్తవం కాదా?

10. అధికారులతో సిఎంగా మీరు జరిపిన రుణమాఫీ రివ్యూ మీటింగులో రుణఖాతాలున్న రైతులు తెలంగాణలో సుమారు 70 లక్షల వరకు ఉండొచ్చని తేలని విషయం వాస్తవం కదా? ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గించుకునేందుకు, కుటుంబ నిర్ధారణ చేసే రేషను కార్డు లేదనో, ఆధార్ కార్డులో తప్పు ఉందనో, ఇంకా ఏవేవో సాంకేతిక కారణాలతో లక్షలాది రైతులకు రాష్ట్ర సర్కారు రుణమాఫీ ఎగ్గొట్టింది వాస్తవం కాదా?.

11. సగం మందికిపైగా రైతులకు రుణమాఫీ జరగలేదని, ఇంకా రుణమాఫీ జరగాల్సిన రైతులు లక్షల సంఖ్యలో ఉన్నారని, వారంతా కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ఆగ్రహంగా ఉన్నారని ఇంటలిజెన్సు రిపోర్టు ఇవ్వడం వల్లే, రుణమాఫీపై వరంగల్ లో కాంగ్రెస్ నిర్వహించతలపెట్టిన కృతజ్ఞతా సభ పూర్తిగా రద్దయింది వాస్తవం కాదా?

12. ఇంకా రుణాలు మాఫీ కావాల్సిన వారి వివరాలు సేకరించేందుకు ఆగస్టు 16 నుంచి చేపట్టిన స్పెషల్ డ్రైవ్ ... రూపొందించిన యాపులు ... రైతు కుటుంబ సర్వేలు ఏమయ్యాయి. 50 రోజులైనా ఇంకా రుణ మాఫీ కావాల్సిన వారి వివరాలను అధికారులు సేకరించలేకపోవడం సర్కారు వైఫల్యం కాదా?

13. రుణమాఫీ అంశంపై శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి గత 50 రోజులుగా డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ... దీనిపై బిజెపి ప్రజాప్రతినిధులమంతా సెప్టెంబరు 31 నుంచి అక్టోబరు 01 వ తేదీ వరకు 24 గంటలపాటు నిరాహార దీక్ష చేసినా రాష్ట్ర సర్కారు స్పందించి శ్వేత పత్రం విడుదల చేయకపోవడం బాధ్యతా రాహిత్యం కాదా?

రుణమాఫీ అంశంపై కాంగ్రెస్ చెప్పిందేంటి, చేసిందేంటి అనే వాస్తవాలపై మీరు బహిరంగ చర్చకు సిద్దమా అని సవాల్ చేస్తున్నాను. నాతో బహిరంగ చర్చకు మీరు సిద్దమైతే, అందుకు తగిన తేదీని, వేదికను మీరే సిద్దం చేయండి. బహిరంగ చర్చ వద్దనుకుంటే, రుణమాఫీతో పాటు కాంగ్రెస్ రైతులకిచ్చిన ఇతర హామీలపై చర్చించేందుకు తక్షణమే అసెంబ్లీని సమావేశ పరచాలని డిమాండ్ చేస్తున్నాను

## టీడీపీలోకి తీగల కృష్ణారెడ్డి?

-మొదటిపేజీ తరువాయి

కొనసాగుతున్న విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం చంద్రబాబు ఏపీకి ముఖ్యమంత్రి కావడం మాకు సంతోషాన్ని ఇచ్చింది. మళ్లీ ఎన్టీ రామారావు పాలన రావాలి. హైదరాబాద్ నగరం చంద్రబాబు వల్లే అభివృద్ధి చెందింది. సైబరాబాద్ సిటీని తీసుకొచ్చింది చంద్రబాబే అని తెలిపారు. నన్ను మేయర్‌గా చేశారు. తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం. చాలా మంది తెలుగు దేశం అభిమానులు ఉన్నారు. అందరిని ఏకతాటిపైకి తీసుకొస్తాను. త్వరలోనే చంద్రబాబు మళ్లీ కలుద్దామని చెప్పారని తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. తీగల కృష్ణారెడ్డి వెంట మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కూడా ఉన్నారు ఎన్టీఆర్‌తో తన రాజకీయ ప్రస్థానం మొదలైందని గుర్తు చేసిన ఆయన... హైదరాబాద్ అభివృద్ధి చేసింది వందకు వందశాతం చంద్రబాబేనని అన్నారు. తెలంగాణలో టీడీపీ పాలన మళ్లీ రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇక చంద్రబాబును కలిసిన మల్లారెడ్డి తన మనవరాలు శ్రేయరెడ్డి పెళ్లికి సీఎంను ఆహ్వానించారు. గతంలో మల్లారెడ్డి, మాధవరం కృష్ణారావు, తీగల కృష్ణారెడ్డి టీడీపీలో పనిచేసిన విషయం తెలిసిందే. కానీ, ఆ తర్వాత జరిగిన పరిణామాలతో టీడీపీని వీడారు. మల్లారెడ్డి మనవరాలు పెళ్లి కారణంగా చాలా కాలం తర్వాత మళ్లీ ఇప్పుడు టీడీపీ అధినేతను కలిశారు.

## రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయింది

-మొదటిపేజీ తరువాయి



పంపి భయాన్ని సృష్టించాడు. తీరా చూస్తే, రాష్ట్రానికి వచ్చే ఆదాయం పడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. హైడ్రా హైరానాతో 2 నెలల్లో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయింది. రిజిస్ట్రేషన్లు పడిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. అయ్యా.. నువ్వు కొత్తగా ఆదాయం సృష్టించుడు లేకుండా పాయే. కానీ, ఉన్నది ఊడగొడుతున్నవ్. ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నావో అర్థమైతుందా? నీ ఫోర్ బ్రదర్ సిటీపై ఫోకస్ చేసి, అక్కడ కృత్రిమ రియల్ బూమ్ కోసం ఆలోచిస్తున్నట్లున్నవ్ సామాన్యులు కొనుగోలు, అమ్మకం లేనిది బూమ్ ఎట్లా వస్తది? ఆదాయం ఎట్లా పెరుగుతది. ఏం చేద్దాం అనుకుంటున్నవ్ స్వామి తెలంగాణను! అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.

### మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలట.. రేవంత్‌పై కేటీఆర్ తీవ్ర విమర్శలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా.. ఒక్క సంక్షేమ, అభివృద్ధి పథకం అమలుకు నోచుకోలేదు. రేవంత్ రెడ్డి పరిపాలన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ఏ ఒక్క వర్గానికి కూడా ఇప్పటి వరకు ఒక్క సంక్షేమ పథకం అందలేదు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్‌పై రాష్ట్ర ప్రజానీకం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రేవంత్ సర్కార్ పరిపాలనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. మింగ మెతుకు లేదు.. కానీ మీసాలకు మాత్రం సంపెంగ నూనె కావాలె అన్నట్టునది రేవంత్ వైఖరి అని కేటీఆర్ విమర్శించారు. తెల్లారి లేస్తే బీద అరుపులు. రాష్ట్రం అప్పులపాలైంది అని, డబ్బులు లేవని. మరొకవైపు మూసీ పేరిట ఈ లక్ష యాభై వేల కోట్ల సోకులు, ఆరాటేం ఎవరికోసం? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సందరరేగా రేవంత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేటీఆర్ మరోసారి గుర్తు చేశారు.

## ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా లేదు

-మొదటిపేజీ తరువాయి

ప్రయత్నమని చెప్పారు. అలాగే నగరానికి మూసి నది మణిహారంగా మార్చాలన్నదే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. నగరంలో చాలా చెరువులు, పార్కులు, కబ్జాకు గురయ్యాయన్నారు. ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. మూసీ సుందరీకరణ కోసం గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయని ఈ సందరరేగా ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ పరిరక్షణే తమ లక్ష్యమని, హైడ్రాపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలని పాటుపడుతుంటే, అసత్య ప్రచారాలేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అంటేనే కొండలు, గుట్టలు, చెరువులు, పార్కులు అని అభివరి?ంచారు. అనేక చెరువులు, పార్కులు కబ్జాలకు గురయ్యాయని భట్టి విక్రమార్క వివరించారు. నగరంలో చిన్న వర్షానికే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయని తెలిపారు.

మూసీ ప్రక్షాళన సమాజ శ్రేయస్సు కోసమేనని, మూసీని మణిహారంలా మార్చాలన్నదే తమ ఉద్దేశమని అన్నారు. మెరుగైన హైదరాబాద్ నగరాన్ని భవిష్యత్ తరాలకు అందించాలన్నదే తమ అభిమతమని, ఇందులో ప్రజా అజెండా తప్ప వ్యక్తిగత అజెండా లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మూసీ బాధితులను తప్పకుండా ఆదుకుంటామని, తొలగించిన ఇళ్లకు బదులు మరో చోట ఇళ్లు ఇచ్చే బాధ్యత తమదేనని ఉదొటించారు.కొన్నేళ్లుగా కబ్జాలతో హైదరాబాద్‌లో చెరువులు మాయమైనాయన్నారు. చెరువుల



అక్రమణతో ప్రజలకు పెను ప్రమాదం పొంచి ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమది ప్రజా ప్రభుత్వమని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. ప్రజా అజెండా తప్పా.. వ్యక్తిగత అజెండా అనేది తమకు లేదని ఆయన పేర్కొన్నారు. తమ పార్టీలో ఎవరికీ వ్యక్తిగత అజెండాలు అనేవే లేవని ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

హైదారబాద్ నగరంలోనే కాదు.. మూసి నది పరివాహక ప్రాంతంలో అక్రమణలను సైతం రేవంత్ రెడ్డి సర్కార్ తొలగిస్తుంది. ఆ క్రమంలో పేదలు, మధ్యతరగతి వారి నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఈ నేపథ్యంలో విపక్షాలు సైతం స్పందించాయి. అందులోభాగంగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఇక ఇదే అంశంపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ సైతం స్పందించారు. అందులోభాగంగా రేవంత్ రెడ్డికి ఆదివారం ఎంపీ ఈటల బహిరంగ లేఖ రాశారు.

ఈ లేఖలో హైడ్రా పేరుతో రేవంత్ సర్కార్ దూకుడు మీద వెళ్తుందంటూ ఎంపీ ఈటల ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఇక బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం హైడ్రాపై కీలక ఆరోపణలు చేశారు. మరో విపక్షం బీఆర్ఎస్ నేతలు అయితే.. హైడ్రా తీసుకుంటున్న నిర్ణయాలపై మండిపడుతున్నారు. అలాంటి వేళ.. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కపై విధంగా స్పందించారు.

### సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

సింగరేణి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. సింగరేణిపై ఆధారపడి ఎన్నో వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకు దసరా బోనస్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందరరేగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 2023–24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు నమోదయ్యింది. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాన్నారు. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837. సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర?యించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరఫున సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు.

## పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు



హైదరాబాద్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. తిరుమల లడ్డూ కల్తీ వివాదం నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ప్రముఖ సినీ నటుడు ప్రకాశ్ రాజ్ కు మధ్య సోషల్ మీడియా వేదికగా మొదలైన వార్ ఇప్పటికీ కొనసాగుతోంది. సనాతన ధర్మంపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రకాష్ రాజ్ తప్పు పడుతూ వరుస ట్వీట్లు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పవన్‌పై ప్రకాశ్ రాజ్ మరోసారి సెటైర్లు వేశారు. పాలిటిక్స్‌లో పవన్ ఫుట్‌బాల్ లాంటివారని అన్నారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'పాలిటిక్స్‌లో పవన్ కల్యాణ్ ఫుట్‌బాల్ లాంటివారు. ఆయనను ఎవరైనా ఉపయోగించుకుంటారు. పవన్ చెబుతున్నట్లు సనాతన ధర్మం, హిందూ మతం ప్రమాదంలో లేవు. కేవలం బీజేపీ మాత్రమే ఇబ్బందుల్లో ఉంది' అని అన్నారు. పవన్ కల్యాణ్ నటుడిగా వివిధ చిత్రాల్లో వేర్వేరు పాత్రలు పోషిస్తారన్నారు. పాలిటిక్స్ అలా కాదని, ఓ స్థిరమైన ఆలోచన ఉంటే బాగుంటుందని హితవు పలికారు.అంతకుముందు.. ఎంజీఆర్‌పై పవన్ ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. దానికి స్పందించిన ప్రకాశ్ రాజ్.. ఉన్నట్టుండీ ఎంజీఆర్‌పై ఎందుకింత ప్రేమో అంటూ సెటైర్ వేశారు. 'ఉన్నట్టుండి ఎంజీఆర్‌పై ఎందికింత ప్రేమో.. పైనుంచి ఆదేశాలు అందాయా.. జస్ట్ ఆస్కింగ్' అంటూ ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే.

## నల్గొండ కాంగ్రెస్.. పాత వర్సెస్ కొత్త

నల్గోండ : ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ లో గుంపుల లొల్లి మొదలైంది. స్థానిక సంస్థలు జరగాల్సి ఉన్న ఈ సమయంలో పార్టీ కేడర్ లో ఏర్పడిన ఈ అభిప్రాయ బేధాలు జిల్లా నాయకత్వాన్ని కొంత ఆందోళనకు గురిచేస్తున్నాయి. సుమారు పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ 2023 చివరలో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని పన్నెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకంగా 11 చోట్ల విజయం సాధించింది. కేవలం సూర్యాపేట అసెంబ్లీ స్థానంలో ఓటమి పాలు కాగా, బీఆర్ఎస్ అక్కడ గెలిచింది. పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడిచిపోయింది. జిల్లా స్థాయిలో ఇంకా పదవుల పంపకం జరగలేదు. సుదీర్ఘ కాలంగా పార్టీకి సేవలు అందించిన సీనియర్లు ఇంకా పదవులకు దూరంగానే ఉన్నారు. త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులుగా, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులుగా, ఎంపీపీలుగా, జిల్లా పరిషత్ చైర్మన్లుగా, అదే మాదిరిగా వచ్చే ఏడాది జనవరిలో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్లుగా, మున్సిపల్ చైర్మన్లుగా పదవులు పొందే అవకాశం పార్టీ కేడర్ కు ఉంది. ఈ కారణంగానే తమలో అంతర్గతంగా ఎంత అసంతృప్తి ఉన్నా అణిచి పెట్టుకుంటున్నారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, వారి అనుచర నాయకులతో పొసగని వారు అక్కడక్కడ తమ వ్యతిరేకతను ప్రకటిస్తూనే ఉన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఇతర పార్టీ నాయకులతో పాటు, వారి వెంట వచ్చిన కేడర్ తోనే సమస్యలు వస్తున్నాయంటున్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పన్నెండు నియోజకవర్గాల్లో పదకొండు స్థానాలు కాంగ్రెస్ చేతిలో ఉన్నాయి. ఇందులో ప్రధానంగా మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఆధిపత్య పోరు సాగుతోంది. తుంగతుర్తి, నకిరేకల్, మిర్యాలగూడెం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే వర్గాలు వేరుగా రాజకీయం చేస్తున్నాయి. ముఖ్యంగా నకిరేకల్, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పాత, కొత్త కాంగ్రెస్ అంటూ బేధాభిప్రాయాలు వచ్చినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ముందట బీఆర్ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్ లో చేరిన మందుల సామేలుకు టికెట్ దక్కింది. ఎన్నికల్లో ఆయన యాభై వేల పైచిలుకు ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ను ఓడించారు. అయితే, తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ రిజర్వ్డుగా మారనంత వరకు మాజీ మంత్రి ఆర్.దామోదర్ రెడ్డి ఇక్కడి నుంచే ప్రాతినిధ్యం వహించారు. అప్పటి నుంచీ ఆయనను నమ్ముకున్న కేడర్, సీనియర్ నాయకులు ఉన్నారు. ఇపుడు ఈ నియోజకవర్గంలో మొదటి నుంచి కాంగ్రెస్ లో ఉన్నారు.మందుల సామేలుతో పాటు వచ్చి చేరిన వారు, ఆయన ఎమ్మెల్యే అయిన తర్వాత కలిసి వచ్చిన వారు రెండు గ్రూపులుగా తయారయ్యారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్న విధంగా పరిస్థితి తయారైంది. శనివారం అర్వపల్లి లో డీసీసీ ఉపాధ్యక్షులు యోగానంద చారి ఆధ్వర్యంలో 'దగాపడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా కదలి రండి..' పేరుతో కీలక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశం జరగకుండా పోలీసుల అడ్డంకులు కల్పించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల ముందస్తు అరెస్టులు కూడా జరిగినట్లు సమాచారం. కొద్ది రోజులుగా ఎమ్మెల్యే మందుల సామేలు తీరుపై సీనియర్ కాంగ్రెస్ నేతలు అసంతృప్తితో ఉండడమే ఈ విభేదాలకు కారణంగా కనిపిస్తోంది.మరో వైపు మరో ఎస్సీ రిజర్వ్డు స్థానమైన నకిరేకల్ లో బహిరంగంగా గ్రూపులు బయటకు కనిపించడం లేదు. కానీ ఎన్నికల ముందట బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచిన వేముల వీరేశం వెంట పార్టీలోకి వచ్చిన వారికి, ముందు నుంచీ కాంగ్రెస్ తో కొనసాగిన వారి మధ్య పొసగడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. 2018 ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచింది. కానీ, అప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ ను వీడి, బీఆర్ఎస్ లో చేరారు. కానీ, చాలా మంది నాయకులు, ముఖ్య కేడర్ చిరుమర్తితో వెళ్లకుండా కాంగ్రెస్ లోనే ఉండిపోయారు. 2023 ఎన్నికల సమయంలో వీరేశం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి రావడంతో ఆయన వెంట పెద్ద సంఖ్యలోనే బీఆర్ఎస్ కేడర్, వీరేశం సొంత అనుచర వర్గం అంతా కాంగ్రెస్ కు వచ్చారు. ఎన్నికల్లో అంతా కలిసి పని చేసినట్లు కనిపించినా ఇపుడు పాత, కొత్త కేడర్ గా



విడిపోయినట్లు సమాచారం. మొదటి నుంచి కాంగ్రెస్ లో ఉన్న నాయకులు ఎమ్మెల్యేకు దగ్గర కాలేకపోతున్నారు చెబుతున్నారు.మిర్యాలగూడెం నియోజకవర్గంలోనూ ఎమ్మెల్యే వర్గం, వ్యతిరేక వర్గంగా కాంగ్రెస్ చీలిపోయినట్లు చెబుతున్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్) గెలిచారు. ఈ నియోజకవర్గంపై ముందు నుంచీ సీనియర్ నాయకుడు జానారెడ్డికి మంచి పట్టుంది. ఆయనతో కలిసి నడిచే సీనియర్ నాయకుల సంఖ్య ఎక్కువ. జానారెడ్డి పెద్ద తనయుడు రఘువీర్ రెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో నల్గొండ ఎంపీగా విజయం సాధించారు. ఆయన మిర్యాలగూడెం కేంద్రంగానే ఎంపీ కార్యాలయాన్ని నిర్వహిస్తూ అక్కడి నుంచి పనిచేసుకుంటున్నారు. కాగా.. కాంగ్రెస్ లోని మెజారిటీ కేడర్ ఆయన వెంట ఉండగా, ఎమ్మెల్యే నామమాత్రం అయ్యారన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇక్కడా రెండు గ్రూపులుగా పార్టీ రాజకీయం జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల ముంగిట నియోజకవర్గాల్లో వస్తున్న గ్రూపుల లొల్లి పార్టీ విజయావకాశాలపై ప్రభావం చూపే వీలుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 8 అక్టోబర్ 2024

# పెండింగు వేతనాలు వెంటనే విడుదల చేయాలి..

## సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ తరలిన షాద్ నగర్ ప్రాంత గ్రామ పంచాయతీ కార్మికులు..

## జిల్లా కలెక్టర్ శశాంకకు వినతి పత్రం సమర్పణ..

ప్రజావినికిడి,(షాద్ నగర్): గత నాలుగు నుంచి పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ షాద్ నగర్ నుంచి గ్రామపంచాయతీ కార్మికులు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు తరలి వెళ్లినట్టు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ నాయకులు జంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత మూడు నాలుగు నెలల నుంచి పెండింగ్లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల



వేతనాలు వెంటనే చెల్లించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా కనీస వేతనం 24000 ఇవ్వాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్ర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ శశాంకతో




విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు చంద్రయ్య బాలమణి నరసమ్మ పుష్పమ్మ మైసయ్య నర్సింలు జంగయ్య పద్మమ్మ లక్ష్మమ్మ జంగమ్మ నరసింహ. యాదమ్మ మంజుల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.


# పార్టీ నిర్ణయించిన మెంబర్షిప్ లక్ష్యం కోసం కార్యకర్తలతో కలిసి కృషి చేస్తా..

## పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులను పార్టీ గుర్తిస్తుంది..

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య..

## షాద్ నగర్ నియోజకవర్గం బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జిగా అందే బాబయ్య..

ప్రజావినికిడి,(షాద్ నగర్): తెలంగాణాలోని పలు నియోజకవర్గాలకు బిజెపి సభ్యత్వ నమోదు ఇంచార్జిలుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి శ్రీ గంగాపురం కిషన్ రెడ్డి సోమవారంరోజు నియమించడం జరిగింది. ఇందులో భాగంగా షాద్ నగర్ నియోజకవర్గానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందే బాబయ్య ని నియమించారు. అదేవిధంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జిగా వ్యవహారిస్తున్నారు. ఈ సందర్భంగా అందే బాబయ్య మాట్లాడుతూ, నాకు తక్కువ సమయంలోనే పార్టీ



నన్ను ఎంతో గుర్తించిందని అన్నారు. బీజేపీ లో క్రమ శిక్షణ నిబద్ధతతో పని చేసే కార్యకర్తలకు నాయకులకు పార్టీ ఉన్నత భాధ్యతలు ఇస్తుందని అన్నారు. అదేవిదంగా షాద్ నగర్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ నిర్ణయించిన మెంబర్షిప్ లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.

నా మీద విశ్వాసంతో నాకు షాద్ నగర్ నియోజకవర్గం బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జి గా భాధ్యత రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి,మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ కు,జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డికి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి గారికి మరియు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా యువమోర్చ రాష్ట్ర నాయకులు వంశీ కృష్ణ, బీజేపీ నాయకులు మల్చలం మురళి,రాము,బాల్ రెడ్డి తదితరులు అందే బాబయ్య ని ఘనంగా సన్మానించారు.

# జాతీయస్థాయిలో తెలంగాణ క్రీడాకారులు మెరుగైన ప్రతిభను కనబరచాలి..: అందెల..

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.. :అందెల శ్రీరాములు..

ప్రజావినికిడి,(తుక్కుగూడ): సోమవారం రోజు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ రోలర్ స్కేటింగ్ 2024 చంపియన్షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్కేటింగ్ పోటీలను ప్రారంభించారు. అనంతరం స్కేటింగ్ లో పాల్గొన్న చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం అని ఈరోజు ఓడిపోయిన వారు రేపు మరింత బలంగా కోలుకోని విజేతలుగా నిలవాలని కోరారు. అలాగే తెలంగాణ క్రీడాకారులు జాతీయస్థాయిలో మెరుగైన



ప్రతిభను కనబరిచాలని తెలిపారు. అనంతరం గెలుపొందిన వారిని శ్రీరాములు మెడల్స్ తో సత్కరించారు. స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులందరికీ మరియు తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సభ్యులందరికీ



అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ శివ కుమార్,స్థానిక కౌన్సిలర్లు రాజమౌని రాజు,జపాల సుధాకర్,బరిగల రాజు గౌడ్,శ్రీశైలం యాదవ్,శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళిపై అమ్మవారి కర్ణ కటాక్షాలు ఉండాలి...

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్

ప్రజావినికిడి, (శంషాబాద్):అక్టోబర్ 7,రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధి శంషాబాద్ మున్సిపాలిటీ శంషాబాద్,రాళ్ల గూడ మరియు పలు కాలనీలో దుర్గామాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీకి విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్తీక్ రెడ్డికి అడుగడుగునా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,మాతా మందిర సభ్యులు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజ అనంతరం కార్తీక్ రెడ్డికి వేద పండితులు తీర్థ ప్రసాదములు అందజేశారు. అలాగే



దుర్గా మాత కమిటీ సభ్యులు కార్తీక్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ ఐదవ రోజున మహా చండి అలంకారంలో అమ్మవారి దర్శనం కలగటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని, అదేవిధంగా ప్రజల



సుఖశాంతులతో సిరిసంపదలతో తల తూగాలని అమ్మవారిని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాత ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట): దుర్గ మాత శరన్నవరాత్రుల సందర్భంగా కొత్తపేట డివిజన్ నాగేశ్వర్ నగర్,న్యూ మారుతి నగర్,చైతన్య పూరి, మార్గదర్శి కాలనీలో నిర్వహించిన దుర్గ మాత పూజ కార్యక్రమం అలాగే జాగరణ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదాలు తీసుకున్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణా పనులను పరిశీలించిన కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..

ప్రజావినికిడి,(కొత్తపేట): సోమవారం రోజు కొత్తపేట డివిజన్ సత్యనగర్ కాలనీ,న్యూ మారుతి నగర్,వైష్ణవి నగర్,నాగేశ్వర్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసినటువంటి నూతన సీసీ రోడ్డు నిర్మాణాల పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అనంతరం సీసీ రోడ్లు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలని,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని డివిజన్ ఏ ఈ మత్రునాయక్ ని కోరారు. ఈ పరిశీలనలో కాలనీ వాసులు రమణ, నగేష్,నాయకులు మంచి రాజేష్,తోట మహేందర్ యాదవ్, గట్టు మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి బతుకమ్మను విజయవంతం చేయాలి..

ప్రజావినికిడి, (నాంపల్లి): తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా చేసిన విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ జిల్లాలో పనిచేస్తున్న మహిళా ప్రభుత్వ ఉద్యోగులందిరికి నేడు నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలలో పాల్గొనేందుకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అనుమతినివ్వడంపై టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్,సహాధ్యక్షుడు కే.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడు కుర్రాడి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గం,స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫిరోజ్ అహ్మద్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలలో ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# బస్తీ దవఖానను ఆకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్..

ప్రజావినికిడి,(అంబర్ పేట్): అంబర్ పెట్ డివిజన్ పటేల్ నగర్ చౌరస్తా లో గల బస్తీ దవఖానను అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కు పేషెంట్ల ద్వారా కంప్లైంట్స్ రావడంతో సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి అక్కడ ఉన్నటువంటి పేషెంట్స్ కు అందుతున్న వైద్యం,మాత్రల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు మందులు అందుబాటులో ఉండాలని బీపీ,షుగర్ సంబంధించిన మాత్రలు తప్పకుండా అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆస్పత్రి వైద్యులకు, సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు ఆయేషా అన్వారి,సిస్టర్స్ పుష్పలత,శిల్ప, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లవంగు ఆంజనేయులు, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.



# 10వ ఎఫ్.కే.కే ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లో రజత పతకం గెలుచుకున్న భారత జట్టు..






ప్రజావినికిడి,(హైదరాబాద్):సింగపూర్ లో జరిగిన పదవ ఎఫ్ కే కే ఇంటర్నేషనల్ టోర్నమెంట్ లో భారత జట్టు రజత పతకం గెలుచుకున్నారు. టీమ్ ఈవెంట్ ఫైనల్స్ లో మలేసియా తో పోరాడి 3-2 తో ఓడిపోయి భారత్ ద్వితీయ స్థానం లో నిలిచింది. ఈ టోర్నీలో చాలా మంది ఒలింపిక్స్ ఆడిన వివిధ దేశాల క్రీడాకారులు పాల్గొన్నారు. భారత్ తరపున మన హైదరాబాద్ నుండి ముప్పాల వేణు గోపాల్,లింగేశ్వర్,లక్ష్మీ నారాయణ రయ్య,యువిఎన్ బాబు,జితేందర్ రెడ్డి, నంద గోపాల్ కిదాంబి, డాక్టర్ రవి కిరణ్,జ్ఞాన ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. విద్యాధర్ మన జట్టు కి కెప్టెన్ గా ఉండి మన జట్టుని ముందుకు నడిపించారు. హైదరాబాద్ చేరుకున్న మన భారత టీం అందరిని మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడెమీ సభ్యులు, క్రీడాకారులు అభినందించారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ చైర్మన్ వేణు ముప్పాల మాట్లాడుతూ,ఫు కాక్ కియాంగ్,తౌఫిక్ హిదాయత్,బోన్సాక్, బ్రెయిస్ లాంటి దిగ్గజాలతో కలిసి ఆడటం వల్ల ఎంతో తెలుసుకున్నాం అని చెప్పారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

### అమ్మవారి సేవలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ప్రజావినికిడి,(నాగోల్): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నాగోల్ లోని వెంకటరమణ కమ్యూనిటీ హాల్ లో జరిగిన అమ్మ వారి మండపం లో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.దేశ వ్యాప్తంగా ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి పూజల్లో పాల్గొంటారు అని ఆయన అన్నారు.ఆ మాత అనుగ్రహముతో అందరూ సంతోషంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.దేవి అమ్మవారి సేవలో ప్రతీ ఒక్కరూ నిమగ్నం కావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్,తాటి పాముల వినీత్ గౌడ్,ప్రవీణ్ గుప్త,రాము,రాజు,దేవి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి బ్యాంకు భీమా చెక్కులను అందజేసిన పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్..



ప్రజావినికిడి, (మహేశ్వరం):అక్టోబర్ 07,
పోచంపల్లి బ్యాంకు భీమా చెక్కులను పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అందజేశారు.ఇటీవల విద్యుత్ షాక్ తో కొప్పెర వెంకటయ్య, రోడ్డు ప్రమాదంలో మహేశ్వరం దత్తాత్రేయ మరణించిన వీరికి ప్రమాద బీమా ఉన్నందున పోచంపల్లి బ్యాంకు పోచంపల్లి బ్రాంచ్ నందు ఖాతాదారులుగా ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వారి సౌజన్యంతో జిజెపిఏ పాలసీ కింద ఇరువురి కుటుంబ వారసులకు పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్ చేతుల మీదుగా లక్ష రూపాయల ప్రమాద బీమా చెక్కులను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ,బ్యాంకు నందు 10 సంవత్సరాల వయసు నుండి 70 సంవత్సరాల వయసు వరకు ఉన్న ప్రతి ఒక్క ఖాదాదారులకు జిజెపిఏ ప్రమాద బీమా వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి సుబ్రహ్మణ్యం,ఏల హరిశంకర్,సురపల్లి రమేష్,రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి,కొండమడుగు ఎల్ల స్వామి,మక్తాల నరసింహ,బిట్టు భాస్కర్,బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్,బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికులకు ఉపాధి కల్పించాలి..

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా




యాదాద్రి భువనగిరి టౌన్: అక్టోబర్ 7 ప్రజావినికిడి,:
భువనగిరి పట్టణం కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డు కు సివిల్ సప్లయి కార్పొరేషన్ ద్వారా వచ్చే ప్రొక్రూట్మెంట్ బియ్యాన్ని యధావిధిగా మార్కెట్ యార్డ్ కు వచ్చే విధంగా మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం రోజున కొత్త వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులకు జీవన ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు ఇమ్రాన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా మార్కెట్ యార్డ్ లో బియ్యం దిగుమతి చేస్తున్నారని, పురుగుల సాకుతో బియ్యం రాకుండా చేసి కార్మికుల ఉపాధి దెబ్బతియొద్దని అన్నారు పురుగులు రాకుండా ఎస్. డబ్ల్యూ. సి గోడౌన్ మేనేజర్ లికిత పూర్వకంగా హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## పల్లె చెరువు వద్ద బతుకమ్మల నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన రాజేంద్ర నగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి..

### బతుకమ్మ నిమర్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు..





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): అక్టోబర్ 07,
రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పల్లే చెరువు దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి బతుకమ్మ ప్రాంగణాన్ని అదే విధంగా మహిళలు బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకు బతుకమ్మ కొలను, తదితర మౌలిక వసతుల కోసం,తగిన అన్ని ఏర్పాట్లు చేయవలసిందిగా కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. అదే విధంగా ప్రజలకు ఇబ్బందులూ లేకుండా టెంపరరీ స్ట్రీట్ లైట్స్, ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ప్రజలందరికీ ముందుగా బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బలరామ కృష్ణ భక్త భజన మండలి దేవాలయాల కమిటీ సభ్యులు,ప్రెసిడెంట్ అక్కెం కృష్ణ, కషమోని అనిల్ ముదిరాజ్, రావుల భాస్కర్, రవీందర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, దేవుపల్లి దాస్, సురేష్ ముదిరాజ్, చిన్న జంగయ్య, శ్యామ్ యాదవ్,రాజు, మరియు అధికారులు నాగేందర్ గౌడ్,ఏఈ నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, స్ట్రీట్ లైట్స్ డిపార్ట్మెంట్ సురేందర్,తదితరులు పాల్గొన్నారు.

## జీఓ 317పైత్వరగా నిర్ణయం తీసుకోని ఉద్యోగులకు న్యాయం చేయండి..

### క్యాబినెట్ సబ్ కమిటీని కోరిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి...



ప్రజావినికిడి,(హైదరాబాద్): అక్టోబర్ 7,గత ప్రభుత్వం తెచ్చిన జీఓ నం.317 రాష్ట్రంలోని ఉద్యోగులకు శాపంగా మారిందని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు.జీఓ 317పై వెంటనే నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడమే జీఓ నం.317పై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహ, సభ్యులు శ్రీధర్ బాబును కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి జీఓతో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు.జీఓ నం.317లో భాగంగా స్పౌజ్,మెడికల్, మ్యూచువల్ బదిలీలు జరిగేలా చూడాలని కోరారు.దీనిపై గౌరవ చైర్మన్ దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.ఇదే అంశంపై ఛైర్మన్‌తో పాటు మిగతా సభ్యులు కూడా సానుకూలంగా స్పందించడం జరిగింది. 317 జీవో లో భాగంగా స్పౌజ్,మ్యూచువల్, మెడికల్ గ్రౌండ్ లలో ఉద్యోగుల కేటాయింపు పై క్యాబినెట్ సబ్ కమిటీ సానుకూలత వ్యక్తం చేసింది. త్వరలో ఉద్యోగుల కేటాయింపు పై ఉత్తర్వులను వెల్లడించాలని ఆయా శాఖల అధికారులను క్యాబినెట్ సబ్ కమిటీ అభిప్రాయపడింది.
కార్యక్రమంలో టీజీ ఉద్యోగుల జేఏసీ నేతలు కె.రామకృష్ణ, డా.జి.నిర్మల,రమేష్ పాక,స్పౌజ్ ఫోరం ప్రతినిధులు వివేక్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 20 న బర్కతుపుర లోని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో కార్యవర్గ సమావేశం...

### హాజరుకానున్న జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘ కార్యకర్తలు..

### వివరాలు వెల్లడించిన ఆర్.వి.మహేందర్...



ప్రజావినికిడి,(హైదరాబాద్):అక్టోబర్ 7:
హైదరాబాద్(టిఎంకె జేఏసీ) రాష్ట్ర ఈనెల 20వ తేదీ ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ బర్కతుపుర రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీలు 33 జిల్లాల అధ్యక్షులు కమిటీ సభ్యులు అలాగే నాలుగు అనుబంధ సంఘాలు స్టేట్ కమిటీ, మహిళా,రైతు, యూత్,సీనియర్ సిటిజన్స్,లీగల్ సెల్ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ ఆర్ వి మహేందర్ కుమార్ పటేల్ తెలిపారు.33 జిల్లాల అధ్యక్షులు ప్రతి జిల్లా నుండి మహిళ,రైతు, యూత్,సీనియర్స్ సిటీజేన్స్,లీగల్ సెల్ కమిటీ సభ్యులను అలాగే ఐదుగురు సభ్యులను తీసుకొని రావాలని ఆయన కోరారు.రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఆధ్వర్యంలో అనుబంధ స్టేట్ కమిటీలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేయనైనది.ఈ కార్యక్రమానికి ప్రతి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యులందరూ సహకరించాలని కోరారు. మున్నూరుకాపు కార్పొరేషన్ ఫండ్ ను మూడు వేల కోట్లకు పెంచాలని మరియు ప్రతి జిల్లా కేంద్రంలో 2 ఎకరాల భూమినీ హాస్టల్ భవన నిర్మాణం కొరకు 5 కోట్లు రూపాయలను మంజూరు చేయాలని ఆర్వి మహేందర్ డిమాండ్ చేశారు. కోకాపేట లో ఆరు టవర్ల నిర్మాణం చేపట్టాలని,రాబోయే కాలంలో స్థానిక ఎన్నికలలో మున్నూరు కాపుల వాటా గురించి నిలదీయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో మున్నూరు కాపుల అభివృద్ధి కొరకు కొన్ని ముఖ్య తీర్మానాలు చేయనున్నామని, త్వరలో జరగనున్న ప్రజా గర్జన గురించి చర్చ కార్యక్రమాలు ఉంటాయని ఆర్ వి మహేందర్ తెలిపారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో
మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జల్లేపల్లి వెంకటేశ్వరరావు (జె.వి.ఆర్),గ్రేటర్ హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ ఆర్ వి.మహేందర్ కుమార్ పటేల్, స్టేట్ లీగల్ సెల్ కమిటీ చైర్మన్
వొంటేల రత్నాకర్ పటేల్,హైకోర్ట్ సీనియర్ న్యాయవాది,
రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ తాడెం రంజిత కృష్ణమూర్తి పటేల్,
స్టేట్ మహిళా కన్వీనర్ బోనాల శ్వేత పటేల్, స్టేట్ మహిళా కో -కన్వీనర్ మెతుకు హేమ లత పటేల్ తదితరులు ఈ సమావేశానికి హాజరుకానున్నట్లు మహేందర్ పటేల్ తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఫలప్రదంగా చర్చలు..

**ఢిల్లీ:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు భారత పర్యటనలో కీలక వ్యాఖ్యలు చేశారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం ఆదివారం ఇండియాకు వచ్చిన మొయిజ్జుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఘన స్వాగతం పలికారు. ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్‌లో ఇవాళ మొహమ్మద్ మొయిజ్జు భారత దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ,ముయిజ్జుల సమావేశం జరిగింది.

ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. "మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జును భారత్‌కు రావడాన్ని నేను స్వాగతిస్తున్నా. వాతావరణ మార్పు, నీటి వనరులు, వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, ఇరు దేశాలకు చెందిన కొన్ని రంగాలలో ఆర్థిక సంబంధాలు, కనెక్టివిటీ, సాంస్క ృతిక అనుసంధానం, సహకారాన్ని మెరుగుపరచడానికి గల మార్గాలను ఈ సమావేశంలో చర్చించాం"అని మోదీ పేర్కొన్నారు. మాల్దీవుల్లో పర్యటించాల్సిందిగా మహమ్మద్ ముయిజ్జు ఆహ్వానాన్ని ప్రధాని నరేంద్ర మోదీ అంగీకరించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. సమావేశం అనంతరం జరిగిన జాయింట్ ప్రెస్ కానారేన్స్‌లో మొయిజ్జు కీలక వ్యాఖ్యలు చేశారు. తనని భారత్‌కు ఆహ్వానించినందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు క ృతజ్ఞతలు తెలిపారు. తనకు ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోదీకి, దేశ ప్రజలకు కూడా కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. మాల్దీవులలో పర్యటించే వారిలో భారతీయులే అధికం కావడంతో వీరి సమావేశంలో టూరిజం అంశం కూడా ప్రధానంగా చర్చకొచ్చింది. ఇప్పటికే ఎంతో మంది భారతీయులు మాల్దీవులను సందర్శిస్తుంటారని.. భవిష్యత్తులో మరింత మంది సందర్శిస్తారని కోరుకుంటున్నానని మొయిజ్జు అన్నారు.



'మాల్దీవులకు అవసరం వచ్చిన ప్రతిసారి భారత్ వెన్నంటి ఉంది. స్నేహ హస్తం అందిస్తోంది. అలాగే తమ దేశ ఆర్థికాభివ ృద్ధిలో భారత్‌ది ఎంతో కీలక పాత్ర' అని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ మొయిజ్జు అభిప్రాయపడ్డారు. ఏళ్ల తరబడి మాల్దీవులకు అండగా నిలుస్తోన్న ప్రధాని మోదీతోపాటు భార తీయులకు తాను క ృతజ్ఞతలు చెప్పుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్, మాల్జీవుల బంధం వందల ఏళ్ల నాటిదన్నారు. అయితే గతంలో మొయిజ్జు చేసిన వ్యాఖ్యలకు ఈ వ్యాఖ్యలు పూర్తి భిన్నంగా ఉండటం గమనార్హం. ఇప్పుడు మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ మొయిజ్జు భారత పర్యటనలో చేసిన సానుకూల వ్యాఖ్యలతో ఒక రకంగా భారత్, మాల్దీవుల మధ్య గత 10 నెలలుగా నెలకొన్న అనిశ్చితికి తెరపడినట్లయింది. గతంలో భారత ప్రధానిని, భారత్‌ని తక్కువ చేస్తూ మాల్దీవుల మంత్రులు చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి. దాంతో రెండు దేశాల మధ్య దూరం పెరిగింది. అదే సమయంలో ప్రధాని మోదీ లక్షద్వీప్‌లో పర్యటించి ఆ ప్రాంతంలోని అందాల గురించి ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దాంతో ఇండియన్ టూరిస్టులను మాల్దీవ్స్ వెళ్లకుండా లక్షద్వీప్ వైపు మళ్లించే యోచనలోనే ప్రధాని మోదీ అక్కడ పర్యటించారనే అభిప్రాయం వ్యక్తమైంది. అంతేకాదు.. భారత్ వైపు నుంచి 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' అనే నినాదం కూడా వైరల్ అయింది. అప్పటి నుంచి రెండు దేశాల మధ్య అనిశ్చిత పరిస్థితులు ఏర్పడినప్పటికీ.. తాజాగా మొయిజ్జు మాట్లాడిన తీరు ఆ పరిస్థితిని మార్చేసింది.

**5 రోజుల పర్యటన..**

మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ద్వైపాక్షిక చర్చల కోసం తొలిసారి భారత్‌లోకి అడుగుపెట్టారు.

సుమారు 12 మంది మంత్రులు, సీనియర్ అధికారులతో ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్న ముయిజ్జును కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్ స్వాగతించారు. ఇంతకు ముందు జూన్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముయిజ్జు హాజరయ్యారు. ఈసారి భారత్‌లో ఐదు రోజులు పర్యటించనున్న ముయిజ్జు.. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. ముంబయి, బెంగళూరులో జరిగే పలు కార్యక్రమాల్లోనూ పాల్గొంటారు. ఈ క్రమంలోనే ప్రధానిమోదీతో ముయిజ్జు సోమవారం సమావేశమయ్యారు. గతేడాది నవంబరులో ముయిజ్జు మాల్దీవుల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి భారత్‌తో ఆ దేశ సంబంధాలు దెబ్బతిన్నాయి. చైనా మద్దతుదారుగా పేరొందిన ముయిజ్జు.. తమ దేశంలోని భారత సైనికులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఢిల్లీ బయలుదేరే ముందు బీబీసీతో మాట్లాడిన ముయిజ్జు.. ఆర్థిక సంక్షోభంలో ఉన్న మాల్దీవులకు భారత్ అండగా ఉంటుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు.

# పూలనే పూజించి దేవతలా చూసుకునే
# గొప్ప పండుగ బతుకమ్మ..

అమ్మపల్లి దేవాలయం వద్ద కనివిని ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు.. అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..

మాజీ జడ్పీటీసీ తన్వి రాజు ఆధ్వర్యంలో భారీగా బతుకమ్మ సంబరాలు.. తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేక బతుకమ్మ..

చెల్లమ్మలతో కలిసి బతుకమ్మ ఆడిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

బతుకమ్మ సంబరాలను తిలకించడానికి భారీగా తరలి వచ్చిన ప్రజలు..












ప్రజావినికిడి (శంషాబాద్) అక్టోబర్ 07,

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం అమ్మపల్లి దేవాలయం వద్ద కనివిని ఎరుగని రీతిలో బతుకమ్మ సంబరాలు మాజీ జడ్పీటీసీ తన్వి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శంషాబాద్ మండలం నర్కుడ అమ్మపల్లి దేవాలయం వద్ద మాజీ జడ్పీటీసీ తన్వి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబరలో ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన అక్క,చెల్లెమ్మ లతో కలసి బతుకమ్మ ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ,తెలంగాణ ప్రజల జీవన విధానానికి ప్రతీకగా నిర్వహించుకునే బతుకమ్మ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయని అన్నారు. అక్టోబర్ రెండో తారీఖున అమావాస్యతో మొదలైన సంబురాలు అక్టోబర్ 10వ తేదీన సద్దుల బతుకమ్మతో పూర్తికానున్నాయని పండుగ విశిష్టత తెలిపారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి పండుగ అద్భుతంగా జరుగుతుందని పువ్వులను పూజించి అన్ని రకాల పూలతో బతుకమ్మ పేర్చి దేవతలాగా పూజించి బతుకమ్మ ఆడి పాడి అనంతరం గంగమ్మ ఒడిలో నిమర్జనం చేయడం జరుగుతుందని ఈ సాంప్రదాయం తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఎక్కడ కనిపించదని ఆయన అన్నారు. మహిళలు సంవత్సరానికి ఒకసారి వచ్చే బతుకమ్మ సంబరానికి ఎంతో ఉత్సాహంగా సంతోషంగా పాల్గొని ఆడి పాడి బతుకమ్మపై తమ అభిమానాన్ని ప్రేమని చూపిస్తారని ఆయన అన్నారు. అమ్మపల్లి దేవాలయం వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలను చూడడానికి స్థానిక ప్రజలు కాకుండా ఇతర గ్రామాల ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చారని చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే మన సాంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగలు నిర్వహించుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నీరటి శేఖర్,దొడల వెంకటేష్, కె చంద్రారెడ్డి,దండు ఇస్తారి,శివాజీ, ఎస్.శ్రీనివాస్, వెంకటయ్య,శ్రీనివాస్, మేకల వెంకటేష్, వై.సిద్దేశ్వర్ గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పూల సింగిడి..

రాష్ట్రం పూల వనమైంది. తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ ఎంగిలి పూలు వేడుకతో ఆరంభమైంది. ఊరూ, వాడ.. పట్టణం, నగరాల్లో బతుకమ్మ పాటలు మారుమోగాయి. పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళా లోకం ఆడిపాడింది. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు పూల సింగిడిని తలపించాయి..

అక్టోబరు 2 ఎంగిలిపూల బతుకమ్మ
అక్టోబరు 3 అటుకుల బతుకమ్మ
అక్టోబరు 4 ముద్దపప్పు బతుకమ్మ
అక్టోబరు 5 నానబియ్యం బతుకమ్మ
అక్టోబరు 6 అట్ల బతుకమ్మ
అక్టోబరు 7 అలక బతుకమ్మ (అర్రెం)
అక్టోబరు 8 వేపకాయల బతుకమ్మ
అక్టోబరు 9 వెన్నముద్ద బతుకమ్మ
అక్టోబరు 10 సద్దుల బతుకమ్మ
ఇలా బతుకమ్మ పండుగను ప్రతిరోజు జరుపుకుంటారు.

## తేజస్వి యాదవ్ ఏసీలు, సోఫాలు ఎత్తుకెళ్లారు..
### బీజేపీ సంచలన ఆరోపణలు



రాష్ట్రీయ జనతాదళ్ నేత, బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. అధికారిక నివాసాన్ని ఖాళీ చేసే సమయంలో అందులోని వస్తువులను ఎత్తుకెళ్లారని ఆరోపించింది. ఏసీలు, సోఫాలు, బెడ్ ట్యాప్స్ లాంటివి మిస్సయ్యాయని పేర్కొంది. ఆర్జేడీ-జేడీయూ-కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వ హయాంలో తేజస్వి ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ప్రభుత్వం పడిపోవడంతో డిప్యూటీ సీఎం పదవిని కోల్పోయారు. ఈ క్రమంలోనే పట్నాలోని ఆయన అధికారిక నివాసాన్ని ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికి కేటాయిస్తూ ఇటీవల నితీశ్ కుమార్ సర్కారు నిర్ణయం తీసుకుంది. దాంతో గత ఆదివారం తేజస్వి ఆ నివాసాన్ని ఖాళీ చేశారు. బంగ్లాను ఖాళీ చేసిన తర్వాత వెళ్లి చూడగా అందులోని పలు వస్తువులు కనిపించకుండా పోయాయని బీజేపీ మీడియా ఇన్‌ఛార్జి దానిశ్ ఇక్బాల్ వెల్లడించారు. ఏసీ, బెడ్, సోఫాలు, మొక్కల కుండీలు, జిమ్ పరికరాలు, వాష్‌రూమ్‌లో నల్లాలు కూడా పట్టుకెళ్లిపోయారని ఆరోపించారు. ఏయే వస్తువులను తీసుకెళ్లారో ఆ జాబితాను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. దాంతో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. ఈ ఆరోపణలపై ఆర్జేడీ స్పందించాల్సి ఉంది.

## జేడీయూకి 20 సీట్లు కూడా రావు




బీహార్‌లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 220 సీట్లు గెలుస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ చేసిన ప్రకటనకు జన్ సూరజ్ పార్టీ వ్యవస్థాపకుడు, నాయకుడు ప్రశాంత్ కిషోర్ కౌంటర్ ఇచ్చారు. నితీశ్ కుమార్ పార్టీకి 20 సీట్లు కూడా దక్కవని అన్నారు. బీజేపీ, నితీశ్ కుమార్‌లు ఎన్నికల్లో ఓటమిని చవిచూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిశోర్ గత కొంతకాలంగా నితీశ్ కుమార్‌పై విమర్శలు గుప్పించారు. నితీశ్ కుమార్ రాజకీయంగా భారంగా మారారని, ఆయనతో ఏ పార్టీ పొత్తు పెట్టుకోదని, ఒకవేళ పెట్టుకున్నా ఆ పార్టీ మునగడం ఖాయమని ప్రశాంత్ కిశోర్ చెప్పారు. నితీశ్ కుమార్‌పై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని అన్నారు. ఆయన ఎన్డీఏ కూటమితో వెళ్లినా, మహా కూటమితో వెళ్లినా ప్రజలు ఓడించడం ఖాయమని చెప్పారు. బీజేపీకి కూడా అదే పరిస్థితి ఉంటుందని, బీహార్ సర్కారులో భాగస్వామిగా ఉన్న బీజేపీ ఇక్కడి ప్రజల సంక్షేమం కంటే ఢిల్లీలో పార్టీ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నదని ఆరోపించారు.

## వామపక్ష తీవ్రవాదంపై
## తుది సమరానికి సమయం ఆసన్నం



**న్యూఢిల్లీ:** నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులతో ఇవాళ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రత్యేకంగా మీటింగ్ నిర్వహించారు. దేశంలో వామపక్ష తీవ్రవాదం చివరి దశలో ఉన్నట్లు ఆయన చెప్పారు. 2026 మార్చి నాటికి దేశం ఆ సమస్య నుంచి విముక్తి కానున్నట్లు ఆయన వెల్లడించారు. 8 రాష్ట్రాల ప్రతినిధులతో జరిగిన రివ్యూ మీటింగ్‌లో అమిత్ షా మాట్లాడుతూ.. గడిచిన 30 ఏళ్లలో తొలిసారి ఇండియాలో వామపక్ష తీవ్రవాద హింస వల్ల మరణించిన వారి సంఖ్య 100 కన్నా తక్కువకు పడిపోయిందన్నారు. ఇది పెద్ద అచీవ్మెంట్ అని పేర్కొన్నారు. గడిచిన పదేళ్లలో సుమారు 13000 మంది లెఫ్ట్‌వింగ్ తీవ్రవాదులు తమ ఆయుధాలను సరెండర్ చేసి, జనజీవన స్రవంతిలో కలిసినట్లు వెల్లడించారు. ఇంకా మావో యుద్ధం చేస్తున్న యువత తమ వద్ద ఉన్న ఆయుధాలను సరెండర్ చేయాలని షా అప్పీల్ చేశారు. కేంద్రం అందిస్తున్న పునరావాస పథకాల ద్వారా లబ్ధిపొందాలని ఆయన కోరారు. నక్సల్స్ హింస ఎన్నటికీ, ఎప్పటికీ ఎవరికీ సాయం చేయదన్నారు. ప్రస్తుతం 80 శాతం నక్సల్స్ కేడర్ చత్తీస్‌ఘడ్‌లో మాత్రమే ఉన్నదని, వామపక్ష తీవ్రవాదంపై తుది సమరం చేపట్టే దశ ఆసన్నమైనట్లు ఆయన వెల్లడించారు.

## బొగ్గు గనిలో భారీ పేలుడు




**బీర్భూమ్:** పశ్చిమబెంగాల్‌లోని బీరూమ్ జిల్లాలో సోమవారం ఓ బొగ్గుగనిలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు కార్మికులు చనిపోగా, పలువురు గాయపడ్డారు. వీరిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. గంగారామ్‌చక్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన గనిలో బొగ్గు వెలికి తీసేందుకు బాంబులు పెడుతుండగా ఈ పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. పేలుడు శబ్దంతో పరుగులు కార్మికులు పరుగులు తీశారు. ప్రమాదం విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అక్కడే చిక్కుకున్న పలువురు కార్మికులను సురక్షితంగా బయటకు తరలించారు. పేలుడు ధాటికి బొగ్గు గని సమీపంలోని పార్కింగ్ వాహనాలు సైతం ధ్వంసమయ్యాయి. స్థానిక బీజేపీ ఎమ్మెల్యే సైతం సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఇంతవరకూ 3 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు.



# మాస్ మహారాజా అంత రిస్క్ చేస్తారా!

వేగంగా సినిమాలు చేయడంలో కుర్ర హీరోలతో పోటీ పడే మాస్ మహారాజా రవితేజ ఫలితాలను అంత సీరియస్ గా తీసుకోరు. అందుకే వరసగా నాలుగు డిజాస్టర్లు పడ్డాయి. ధమాకా బ్లాక్ బస్టరయ్యాక ఫ్యాన్స్ కు ఆ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. వాల్తేరు వీరయ్య విజయంలో చిరంజీవికి షేర్ ఉంది కాబట్టి దాన్ని పూర్తి పరిగణనలోకి తీసుకోలేకపోయారు. ఆ తర్వాత రావణాసుర, టైగర్ నాగేశ్వరరావు, ఈగల్ ఒకదాన్ని మించి మరొకటి హ్యాట్రిక్ ఫ్లాపులుగా నిలిచాయి. వీటికి మంచి ఓపెనింగ్స్ తో పాటు డీసెంట్ వసూళ్లు దక్కాయి. కానీ మిస్టర్ బచ్చన్ మరీ అన్యాయం. రెండో రోజే చేతులు ఎత్తేసింది.ఈ నేపథ్యంలో రవితేజ వేయబోయే ప్రతి అడుగు జాగ్రత్తగా ఉండాలని అభిమానుల కోరిక. దానికి అనుగుణంగానే సామజవరగమన రచయిత భాను భోగవరపుకు డైరెక్టర్ గా ఛాన్స్ ఇచ్చారు. సగం షూటింగ్ అయ్యాక ప్రమాదానికి గురి కావడంతో రెండు నెలలు రెస్టు తీసుకోవాల్సి వచ్చింది. ఈ గ్యాప్ లోనే కొన్ని కొత్త కథలు విన్నట్టు ఫిలిం నగర్ టాక్. వాటిలో తమిళ దర్శకుడు సి సుందర్ చెప్పిన లైన్ మాస్ రాజాకు నచ్చిందట. ఒకప్పుడు సూపర్ స్టార్ రజనీకాంత్ తో అరుణాచలం లాంటి సూపర్ హిట్ ఇచ్చిన సి సుందర్ కొన్నేళ్లుగా హారర్ సిరీస్ అరణ్మయి తప్ప చెప్పుకోదగ్గ సినిమాలు చేయలేదు. కమర్షియల్ గా వర్కౌట్ చేస్తున్నారు కానీ పెద్ద తమిళ హీరోలు ఈయన్ని దూరం పెట్టారు. విశాల్ కోరి యాక్షన్ అనే ఆఫర్ ఇచ్చాడు కానీ అదీ ఆడలేదు.

# ఓజీ కథ.. పవన్ కంటే ముందు వరుణ్




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా.. ఓజీ. రన్ రాజా రన్, సాహో చిత్రాలను రూపొందించిన యువ దర్శకుడు సుజీత్ రూపొందిస్తున్న ఈ చిత్రం పవన్ నుంచి అభిమానులు కోరుకునే అత్యుత్తమ వినోదాన్ని అందిస్తుందనే అంచనాలున్నాయి.పవన్ ఈ సినిమా షూట్లో పాల్గొన్న స్పీడు చూస్తే.. గత ఏడాదే ఈ మూవీ రిలీజైపోతుందని అనుకున్నారు కానీ.. అది సాధ్యపడలేదు. ఈ ఏడాది కూడా విడుదల కుదరలేదు. వచ్చే వేసవిలో 'ఓజీ' విడుదల కాబోతోంది.ఈ సినిమాలో భాగమైన అందరూ దీని గురించి గొప్పగా చెబుతున్నారు. ఇప్పుడు సినిమాతో సంబంధం లేని మెగా హీరో వరుణ్ తేజ్ సైతం 'ఓజీ'కి ఒక రేంజ్ ఎలివేషన్ ఇచ్చాడు. తన కొత్త చిత్రం 'మట్కా' టీజర్ లాంచ్ సందర్భంగా వరుణ్ 'ఓజీ' ప్రస్తావన తెచ్చి అభిమానులకు గూస్ బంప్స్ ఇచ్చే మాటలు చెప్పాడు.'ఓజీ' కథను బాబాయ్ పవన్ కళ్యాణ్ కంటే ముందు తాను విన్నట్లు వరుణ్ వెల్లడించాడు. ఆ సినిమా ఎప్పుడు వచ్చినా మోత మోగిపోతుందని.. ఎన్ని అంచనాలు పెట్టుకున్నా అంతకంటే ఎక్కువగా ఉంటుందని వరుణ్ చెప్పాడు. బాబాయి బిజీగా ఉన్న సంగతి అభిమానులకు తెలుసని.. కాబట్టి కొంచెం ఓపిగ్గా సినిమా కోసం ఎదురు చూడాలని కోరాడు వరుణ్. సినిమా ఆలస్యమైనా కంటెంట్ ఒక రేంజిలో ఉంటుందని వరుణ్ భరోసా ఇవ్వడంతో మెగా అభిమానులు ఫుల్ ఖుషీ అయ్యారు. ఇక 'మట్కా' గురించి చెబుతూ.. చాలామంది ఫ్యాన్స్ తనను 'గద్దలకొండ గణేష్' లాంటి సినిమా చేయమని అడుగుతుంటారని.. వాళ్లకు సమాధానమే ఈ సినిమా అని వరుణ్ అన్నాడు. ఈ చిత్రం ఒక మాస్ జాతరలా ఉంటుందని.. ఇది కచ్చితంగా అభిమానులకు నచ్చుతుందని వరుణ్ ధీమా వ్యక్తం చేశాడు. కరుణ కుమార్ డైరెక్ట్ చేసిన 'మట్కా' నవంబరు 14న విడుదల కానున్నట్లు ఇటీవలే ప్రకటించారు.

# ఈ దెబ్బతో కళ్యాణ్ రామ్ దశ తిరిగినట్టేనా?



ఒకప్పుడు నిర్మాతగా ఎలాంటి సాహసాలు చేసేవారో అందరికీ గుర్తుంది. ఆయన కెరియర్ ప్రమాదంలో పడ్డ సమయంలో అతను ఒక్కడే సినిమా చేసి అందరికీ షాక్ ఇచ్చారు. ముఖ్యంగా ఈ సినిమా సెన్సేషనల్ హిట్ అయ్యి, ఈయన కెరియర్ ను మలుపు తిప్పింది. అంతే కాదు నిర్మాతగా మంచి లాభాలు కూడా అందుకున్నారు. అయితే ఆ తర్వాత ఈయనకు ఎక్కువగా ఎదురు దెబ్బలే తగిలాయని చెప్పాలి. ముఖ్యంగా కత్తి, జయీ భవ, హరే రామ్ , ఇజం , ఓం త్రిడి ఇలా ఎన్నో చిత్రాలు సొంత బ్యానర్ లోనే హీరోగా నటించినా.. అన్ని చిత్రాలతో కూడా దెబ్బతిన్నాడు కళ్యాణ్ రామ్. ముఖ్యంగా ఇందులో ఈ సినిమాలన్నీ కొట్టిన దెబ్బ ఒక ఎత్తైతే.. ఓం త్రీ డీ సినిమా కొట్టిన దెబ్బ ఇంకో ఎత్తు అని చెప్పవచ్చు. ఇవి చాలవు అన్నట్లు రవితేజతో చేసిన బయట చిత్రం కిక్ -2 కూడా భారీగా తేడా కొట్టడంతో కళ్యాణ్ రామ్ తేరుకోలేకపోయారు. ముఖ్యంగా ఈ నిర్మాణం మనకెందుకు అనే స్థాయికి దిగజారి పోయారు కళ్యాణ్ రామ్. ఇలాంటి టైంలో ఆయన తమ్ముడు స్టార్ హీరో ఎన్టీఆర్ అండగా నిలిచారు. నిర్మాతగా కళ్యాణ్ రామ్ కు అత్యధిక లాభాలు అందించిన చిత్రం ఎన్టీఆర్ హీరోగా నటించిన జై లవకుశ. ఈ సినిమా కంటెంట్ పరంగానే కాదు బాక్స్ ఆఫీస్ వద్ద కూడా సంచలనం సృష్టించింది. నిర్మాతగా కళ్యాణ్ రామ్ కు మంచి లాభాలు అందించి, అప్పటి వరకు ఉన్న కళ్యాణ్ రామ్ అప్పులన్నింటినీ కూడా ఈ సినిమా తీర్చేసింది.

# దీపావళికి వస్తున్న 'పొట్టేల్'





వకీల్‌సాబ్ ఫేం, టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్' యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, టీజర్‌లు తెగ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

# మహేశ్ బాబు నయా స్టిల్స్‌తో ఎస్ఎస్ఎంబీ 29 సినిమాపై సూపర్ హైప్



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఎక్షయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా ఎస్ఎస్ఎంబీ 29 టాలీవుడ్ సూపర్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్టుగా తెరకెక్కనున్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే నెలకొన్నాయి. మహేశ్ బాబు ఈ సినిమా కోసం కంప్లీట్ కొత్త అవతారంలో కనిపించబోతున్నాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే లాంగ్ హెయిర్, పోనీ టెయిల్‌తో కనిపించిన ఈ స్టార్ యాక్టర్ మరో లుక్‌లో కనిపించి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ సినిమా కోసం మహేశ్ బాబు మరోసారి మేకోవర్ మార్చేసుకుని.. కొత్త కొత్త గెటప్స్‌లో కనిపిస్తూ నెట్టింట సందడి చేస్తున్నాడు. తాజాగా మహేశ్ బాబు ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కు వెళ్తున్న సమయంలో ఎయిర్‌పోర్టులో లాంగ్ హెయిర్, గడ్డం, రెడ్ క్యాప్, హుడీ వేసుకుని స్టైలిష్‌గా నడిచి వస్తుండగా.. అక్కడే ఉన్న కెమెరాలు క్లిక్‌మనిపించాయి. తాజాగా ఫొటోలు జక్కన్న సినిమాపై క్యూరియాసిటీ మరింత పెంచేస్తున్నాయి. ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా ఇంటర్నేషనల్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రాన్ని దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో మహేశ్ బాబు పాత్ర డైలాగ్ డెలివరీ మాండలికం, పదాల ఉచ్చరణ వంటి అంశాలను పాపులర్ యాక్టర్ నాజర్ దగ్గరుండి చూసుకోనున్నారంటూ ఇప్పటికే ఓ వార్త నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రాన్ని 2027 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని జక్కన్న టీం ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.



# అజిత్‌కుమార్‌తో సునీల్ సెల్ఫీ

## ఇంతకీ ఎక్కడున్నారో మరి..!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ ఖాతాలో మగిజ్ తిరుమేని డైరెక్షన్‌లో నటిస్తోన్న విదాముయార్చితోపాటు అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న గుడ్ బ్యాడ్ అగ్లీ కూడా ఉన్నాయి. ఈ రెండు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. కాగా యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న గుడ్ బ్యాడ్ అగ్లీలో టాలీవుడ్ యాక్టర్ సునీల్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలిసిందే. తాజాగా అజిత్ కుమార్, సునీల్ దిగిన సెల్ఫీ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఇద్దరు షూటింగ్ స్పాట్‌లో సెల్ఫీ దిగారని తెలుస్తుండగా.. ఇంతకీ ఎక్కడనేది తెలియాల్సి ఉంది. టాలీవుడ్ టాప్ ప్రొడక్షన్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే అజిత్ కుమార్ ఖైదీ గెటప్‌లో స్టైలిష్‌గా చీర్ అప్ మూడ్‌లో బ్యాక్‌డ్రాప్‌లో గన్స్ రౌండప్ చేసిన లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. వీరమ్ తర్వాత అజిత్‌కుమార్-డీఎస్పీ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌తో అజిత్ కుమార్ యాక్షన్ ప్యాక్డ్ రోల్‌లో కనిపించబోతున్నాడని హింట్ ఇచ్చేసింది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613